పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# 12న దేశవ్యాప్త సమ్మెకు కార్మిక సంఘాల పిలుపు

శ్రీకాళహస్తి , పెన్ పవర్, ఫిబ్రవరి, 10 :
మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఉమ్మడి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. పట్టణ ప్రజలు, వ్యాపారులు స్వచ్ఛందంగా సమ్మెకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెకు మద్దతుగా మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుంచి నాలుగు మాడ వీధుల గుండా ర్యాలీ కొనసాగింది.
ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ, నల్ల కార్మిక చట్టాల వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూర్చే ఈ నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికుల హక్కులు హరించబడే ప్రమాదం ఉందని, ఫలితంగా ప్రజాజీవనం అస్తవ్యస్తంగా మారుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, వేణు, రేవతి, ఏఐటీయూసీ నాయకులు కత్తి రవి, ఐఎఫ్‌టీయూ నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాల దృష్ట్యా విస్తృత స్థాయి భద్రతా ఏర్పాట్లు.

**- శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాల తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇతర శివాలయాల్లో శివరాత్రి కి పటిష్ట మైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం.**

**జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్.,**

తిరుపతి /పెన్ పవర్/ ఫిబ్రవరి 10
మహాశివరాత్రి సందర్భంగా ముఖ్యంగా శ్రీకాళహస్తి దేవస్థానాన్ని కేంద్రంగా తీసుకుని జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాల్లో భక్తుల భద్రత, రద్దీ నియంత్రణ మరియు సౌకర్యాల నిర్వహణపై జిల్లా పోలీసు అధికారి శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
ముఖ్యంగా శ్రీకాళహస్తి దేవస్థానం పరిసర ప్రాంతాల్లో భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, అదనపు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో ఎంట్రీ/ఎగ్జిట్ మార్గాలు, పార్కింగ్ ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రద్దీ నియంత్రణ కోసం వాలంటీర్లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ సిబ్బందిని వినియోగించుకోవాలని ఆదేశించారు. ప్రధాన ఆలయాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి క్యూలైన్ వ్యవస్థను సమర్థంగా నిర్వహించడంతో పాటు, సీసీ కెమెరాలు మరియు డ్రోన్ సర్వైలెన్స్ ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని తెలిపారు. భక్తులకు అవసరమైన తాగునీరు, వైద్య సహాయం మరియు ఇతర ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. బ్రహ్మోత్సవాల దృష్ట్యా అక్కడ కూడా ప్రత్యేక బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ మరియు రద్దీ నిర్వహణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఇబ్బందికర ప్రాంతాలు, నిషేధిత ప్రదేశాల్లో భక్తులు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి కఠిన నియంత్రణ అమలు చేయాలని, అన్ని ప్రవేశ ద్వారాల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలు మరియు వ్యక్తుల తనిఖీలు కట్టుదిట్టం చేయాలని సూచించారు. జిల్లా పోలీసు శాఖ, దేవస్థాన



అధికారులు మరియు ఇతర శాఖల సమన్వయంతో భక్తులకు సురక్షితమైన, ప్రశాంతమైన దర్శన వాతావరణం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో అమలు చేయాలని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అతను పిఎస్పీలు శ్రీ రవి మనోహర ఆచారి (శాంతిభద్రతలు) శ్రీ శ్రీనివాసులు, డీఎస్పీలు శ్రీ మూర్తి (శ్రీకాళహస్తి) శ్రీ శ్రీనివాస్ శ్రీ సిటీ సీఐ లు ఎస్ఐ పాల్గొన్నారు.



# బడుల విలీనానికి వ్యతిరేకంగా యుటిఎఫ్ గోడపత్రికల ఆవిష్కరణ

శ్రీకాళహస్తి , పెన్ పవర్ , ఫిబ్రవరి,10 :
ఊరి బడిని కాపాడుకుని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని యుటిఎఫ్ శ్రీకాళహస్తి డివిజన్ కన్వీనర్ సి. వెంకటకృష్ణయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన యుటిఎఫ్ డివిజన్ సమావేశంలో 'ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం ఊరి బడిని కాపాడుకుందాం' అనే గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక విద్యను బలహీనపరిచే విధంగా విద్యావ్యవస్థలో మార్పులు తీసుకొస్తున్నాయని విమర్శించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల విలీన నిర్ణయం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడులను పరిరక్షించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు, తల్లిదండ్రులు, ప్రజలు కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమావేశంలో కుమారస్వామి, దేవరాల నిర్మల, వయ్యాల మధు, మోహన్ బాబు, సూర్యప్రకాష్, జి. శ్రీనివాసులు, హేమంబరధరరావు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు శ్రీకాళహస్తి లారీ ఓనర్ల సంపూర్ణ మద్దతు కార్మిక ఐక్యతకు పిలుపు

శ్రీకాళహస్తి ,పెన్ పవర్, ఫిబ్రవరి ,10 :
దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక కార్మిక సమ్మెకు శ్రీకాళహస్తి, తొట్టంబేడు, శ్రీకాళహస్తి తాలూకా లారీ ఓనర్ల సంఘం మద్దతు ప్రకటించింది. మంగళవారం నిర్వహించిన సమావేశంలో తామంతా స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొంటామని సంఘం నాయకులు వెల్లడించారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్యతో పాటు లారీ ఓనర్ల సంఘం అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, కార్యదర్శి జయశంకర్, కోశాధికారి సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీని సన్మానించిన ముస్లిం సోదరులు

నాయుడుపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 10
నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీని ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. మంగళవారం వారు పట్టణంలోని షేక్ రఫీ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులైన హాజీ రహమతుల్లా సాహెబ్,రఫీ ఉద్దీన్,హాజీ నిజామ్,అబ్దుల్ సుభాన్,సుభాని,అమీర్,రషీద్, మస్తాన్ సాహెబ్,అభివుల్లా మౌలాలి,హబీబ్ తదితరులు పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీకి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షేక్ రఫీ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి,ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.





# శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం కన్నప్ప ధ్వజారోహణలో భక్తుల సందడి



శ్రీకాళహస్తి, పెన్ పవర్ , ఫిబ్రవరి ,10 :
శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నేడు అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు నిర్వహించిన శ్రీ కన్నప్ప ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. పరమేశ్వరుని అనంత కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సమృద్ధిగా వర్ధిల్లాలని హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను. కావాలంటే దీనికి చిన్న హైలైట్ హెడ్‌లైన్ కూడా తయారుచేసి ఇవ్వగలను.

# సొంతగూటి(టిడిపి)కి నల్లారెడ్డి సురేంద్ర రెడ్డి

దొరవారిసత్రం, పెన్ పవర్, ఫిబ్రవరి 10
దొరవారిసత్రం మండల టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి నల్లారెడ్డి సురేంద్ర రెడ్డి తన సొంత గూటికి చేరుకున్నారు. మంగళవారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో నాయుడుపేట లోని ఎమ్మెల్యే నివాసంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లు నల్లారెడ్డి సురేంద్ర రెడ్డి తోపాటు పలువురికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



# వృద్ధుడు ఆత్మహత్య...!

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 10,
గంగవరం మండలంలోని గండ్రాజుపల్లి పంచాయతీ ఆలకుప్పం గ్రామానికి చెందిన రామకృష్ణప్ప(60) అనే వృద్ధుడు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన మంగళవారం సాయంత్రం వెలుగులోకి వచ్చింది. దీనిపై గంగవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంభూపాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా వృద్ధుని ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల దర్యాప్తులో తెలియాలసి ఉంది.

# వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు ప్రముఖులను ఆహ్వానించిన దేవస్థానం





శ్రీకాళహస్తి, పెన్ పవర్, ఫిబ్రవరి, 10 :
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల శుభ సందర్భంగా దేవస్థాన చైర్మన్ తిరుపతి పట్టణానికి చెందిన జేబీ, ఎడిఫై స్కూల్ చైర్మన్ ప్రణీత్, తాతయ్యగుంట దేవాలయం చైర్మన్ మహేష్‌లను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను అందజేసి ఘనంగా ఉత్సవాలకు ఆహ్వానించారు. బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించేందుకు దేవస్థానం చేపడుతున్న ప్రత్యేక ఏర్పాట్లను చైర్మన్ వారికి వివరించారు. దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖులు దేవస్థానం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం అదృష్టమని పేర్కొన్నారు. ఉత్సవాల విజయవంతానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శ్రీకాళహస్తీశ్వరునికి గొడుగుల ఘన సమర్పణ

శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,ఫిబ్రవరి,10 :
దక్షిణ కైలాసంగా ప్రసిద్ధిగాంచిన శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజైన భక్త కన్నప్ప కొండపై కైలాసనాథ స్వామి ధ్వజారోహణం సందర్భంగా, స్వామివారి వాహన సేవలకు అలంకరణ కోసం చెన్నైకి చెందిన హిందూ



ధర్మార్థ సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐదు గొడుగులను దేవస్థానానికి కానుకగా సమర్పించారు.
ట్రస్ట్ ట్రస్టీ ఆర్.ఆర్. గోపాల్ జీ ఆధ్వర్యంలో ఈ గొడుగులను శ్రీకాళహస్తి దేవస్థాన అధికారులు మరియు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం నిర్వహించగా, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల ఆర్.ఆర్. గోపాల్ జీ మాట్లాడుతూ, శ్రీకాళహస్తీశ్వర స్వామి అనుగ్రహంతో గత 15 సంవత్సరాలుగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో భక్త కన్నప్ప కొండపై కైలాసనాథ స్వామి ధ్వజారోహణం రోజున గొడుగుల సమర్పణను ఆనవాయితీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఏఈవో మోహన్, విద్యాసాగర్, ట్రస్టీ బోర్డు సభ్యులు లక్ష్మమ్మతో పాటు పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సేవలే లక్ష్యంగా ఎఫ్ ఆర్ టీఐ ఫోరం ముందడుగు

తిరుపతి , పెన్ పవర్ , ఫిబ్రవరి ,10 :
ఎఫ్ ఆర్ టీఐ జాతీయ గౌరవ అధ్యక్షులు పి. చంద్రమోహన్, జాతీయ అధ్యక్షులు ఎం. ప్రసాద్ సూచనల మేరకు జాతీయ సంయుక్త కార్యదర్శి కె. అజయ్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో తిరుపతి జిల్లా పుత్తూరు పట్టణంలో అధికారులతో ఎఫ్ ఆర్ టీఐ ఫోరం ప్రతినిధులు సమావేశమయ్యారు.



ఈ సందర్భంగా పుత్తూరు డీఎస్పీ జి. రవి కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ వి. అశోక్, పుత్తూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌తో కలిసి చట్టాలకు సంబంధించిన ఎఫ్ ఆర్ టీఐ క్యాలెండర్‌ను అందజేశారు. ఆర్‌టీఐ చట్టం ప్రకారం ప్రజలకు అవసరమైన సమాచారాన్ని నిర్ణీత గడువులో అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఫోరం నేతలు గుర్తు చేశారు. సంబంధిత శాఖల అధికారులు స్పందిస్తూ, తమ కార్యాలయాల పరిధిలో ప్రజలకు సమాచారం సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించిన భూ పత్రాల విషయాల్లో ప్రజలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ టీఐ ఫోరం ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలు పారదర్శకంగా సాగాలని, ఎక్కడా అక్రమాలు, అవినీతికి తావులేకుండా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కరాటే డీసీఎస్ రాయల్, తిరుపతి జిల్లా జనరల్ సెక్రటరీ బి. వెంకట్, జిల్లా మహిళా ఇన్‌చార్జి వి. జయలక్ష్మి, జిల్లా అధ్యక్షులు జి. వేణుగోపాల్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాలుష్యం కంపులో మగ్గిపోతున్న జీవితాలు....

**కాలుష్యం కోరల్లో గ్రామాలు...-నక్కల వాగులో విషపు నీరు..**
**-గ్రామాల్లో రోగాల కుంపటి.-స్వర్ణముఖి నదిలోకి పరిశ్రమల వ్యర్థాలు..**
**-అటకెక్కిన వ్యవసాయం... కూలీలుగా మారిన రైతులు**











రేణిగుంట: ఫిబ్రవరి 10,పెన్ పవర్
రేణిగుంట మండలం గాజుల మన్యం పారిశ్రామిక వాడ నుంచి వెలువడుతున్న కాలుష్యం చుట్టుపక్కల గ్రామాలను వణికిస్తుంది. పరిశ్రమల నుండి వెలువడే విషతుల్యమైన వ్యర్థాల వల్ల కల్లూరు మరియు చెన్నంపల్లి పెనుమల్లం పెనుగడ్డం, వడమాల పేట పరిసర ప్రాంత ప్రజలు క్యాన్సర్ ఆస్మా గుండెపోటు మరియు పక్షవాతం వంటి భయంకరమైన వ్యాధుల బారిన పడుతున్నారు.

**అర్ధరాత్రి అక్రమాలు...**

రాత్రివేళ టాంకర్ల ద్వారా స
కాలుష్యపు నీటిని గుట్టు చప్పుడు కాకుండా నక్కల వాగులోకి వదులుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫార్మా కంపెనీలు వెదజల్లుతున్న కలుషిత నీరు భూజలాలను కలుషితం చేస్తున్నాయి. అలాగే గాలిలో పొగ వెదజల్లుతూ ఎయిర్ పొల్యూషన్ తో అనేకమంది గ్రామస్తులు శ్వాసకోస వ్యాధులతో దీర్ఘకాలంగా బాధపడుతున్నారు. అధికారులు రాజకీయ నాయకులు మామూళ్లకు అలవాటు పడి ప్రజారోగ్యాన్ని అటకెక్కించారు.

**ప్రశుగ్రాసానికి ముప్పు...**

ఈ కలుషిత నీటి వల్ల మనుషులే కాకుండా పశువులు కూడా తీవ్ర అనారోగ్యం పాలవుతున్నాయి
అవుతున్నాయి. ఓ పక్క భూగర్భ జలాలు కలుషితమై రైతు వ్యవసాయం చేయడం మానేశాడు. ప్రస్తుతం రైతు కూలీగా మారి తన జీవన శైలిని కొనసాగిస్తున్నాడని బహు జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్ నాయుడు వాపోయాడు.
అధికారులకు వినతి..లిఅంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమరావతి మోహన్ నాయుడు ఆధ్వర్యంలో గ్రామస్తులు తిరుపతిలోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆనంద్ కుమార్ కు మంగళవారం ఫిర్యాదు చేశారు. పరిశ్రమల లాభాల కోసం సామాన్య ప్రజల ప్రాణాలను బలిపీఠంపై పెడతారా అంటూ అధికారులపై మండిపడ్డారు. రేణిగుంట మండలం గాజుల మన్యం పారిశ్రామిక వాడ నుంచి వెలువడుతున్న కాలుష్యం ఇప్పుడు ఆ ప్రాంత గ్రామాల్లో మృత్యు ఘంటికలు మోగిస్తుంది. కాలుష్య నియంత్రణ మండలి అధికారుల నిర్లక్ష్యం పారిశ్రామికవేతల ధన దాహం తోడై వడమాల పేట కల్లూరు చెన్నంపల్లి పెనుగడ్డం పెనుమల్లం మునగల పాలెం పరిసర ప్రాంతాలు రోగాల నిలయంగా మారుతున్నాయి. ఈ కలుషిత నీరు స్వర్ణముఖి నది జలాల్లో కలిసి ప్రవహిస్తున్నాయి.

**అధికారుల నిర్లక్ష్యం -**

ప్రజా గొంతుకను వినిపించేందుకు అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరావతి మోహన్ నాయుడు ఆధ్వర్యంలో గ్రామస్తులు యుద్ధానికి సిద్ధమయ్యారు. తిరుపతిలోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కార్యాలయాన్ని ముట్టడించినంత పని చేశారు. అధికారులతో ముఖాముఖి వాగ్వాదానికి దిగి, క్షేత్రస్థాయి పరిస్థితులను వివరిస్తూ కళ్లకు కట్టారు.

**ప్రధాన డిమాండ్లు..**

నక్కల వాగులో కలుషిత నీటిని వదిలే పరిశ్రమలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బాధితులకు తక్షణమే ఉచిత వైద్య సహాయం అందించాలనీ కోరారు. కాలుష్య నివారణ చర్యలు చేపట్టని పక్షంలో పెద్ద ఎత్తున పరిశ్రమల ముందు ధర్నా చేస్తామని పొల్యూషన్ అధికారులను హెచ్చరించారు.
ఈ నిరసన లో వెంకట మునిరత్నం నాయుడు రామానాయుడు నాగరాజు రవీంద్ర వైస్ సర్పంచ్ కుమారస్వామి మాజీ సర్పంచ్ కె వెంకటేష్ తదితరులు పాల్గొని అధికారులనుంచి స్పష్టమైన హామీని వచ్చేవరకు కదిలేది లేదని తేల్చి చెప్పారు. ఇప్పటికైనా యంత్రాంగం నిద్ర మేలుకోకపోతే మరో పోరాటం మరింత ఉధృతం కాక తప్పదని నాయకులు హెచ్చరించారు




# ప్రయోగాల ద్వారానే విద్యార్థులు కొత్త జ్ఞానాన్ని సంపాదిస్తారు

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 10,
విద్యార్థులు పాఠశాల స్థాయిలో ప్రయోగాలు చేయడం ద్వారా కొత్త జ్ఞానం సంపాదిస్తారని జనవిజ్ఞాన వేదిక నాయకులు విశ్రాంత డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాబు పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక నిర్వహించే యురేకాసైన్స్ ఎక్స్పో సైన్స్ ప్రయోగాల వీడియో పోటీలకు విద్యార్థులు తాము చేసిన ప్రయోగాల వీడియోలు పంపాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈసందర్భంగా సీనియర్ జనవిజ్ఞాన వేదిక నాయకులు కుమారస్వామిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులలో నైపుణ్యాన్ని ఆలోచించే శక్తిని పెంపొందించేది ప్రయోగాలు మాత్రమే అని చెప్పారు. 1.ఇన్నోవేషన్-టెక్నాలజీ, 2.పర్యావరణం-వ్యవసాయ రంగము,3.అపోహలు -శాస్త్రీయ వివరణ,ఇలా మూడు క్యాటగిరిలలో ప్రభుత్వ పాఠశాలలకు ప్రైవేటు పాఠశాలలకు వేరువేరుగా 8,9,10 తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రయోగాల వీడియోల కాంపిటీషన్ నిర్వహిస్తున్నారు. జిల్లాస్థాయిలో గెలిచిన ప్రయోగాలకు బహుమతి ప్రధానం ఉంటుంది.ఈ వీడియోలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసుకొని రాష్ట్ర స్థాయిలో కూడా బహుమతి ప్రధానం జరుగుతుందని,పాల్గొన్న ప్రతిఒక్కరికీ ఈ-సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో గిరిధరమూర్తి,యుగంధర్ బాబు,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.వివరాలకు 9394782540 నంబర్ను సంప్రదించాలని కోరారు.

# కప్పగుంట కండ్రిగలో చోరీ

**- బంగారు, వెండి మాయం...- పోలీసులకు ఫిర్యాదు...**



పెళ్లకూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 10
పెళ్లకూరు మండల పరిధిలోని కప్పగుంట కండ్రిగ గ్రామంలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్త పగడాల గీత ఇంట్లో దొంగలు పడి బంగారం, వెండి అపహరించుకు వెళ్లినట్లు గుర్తించిన ఆమె మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల మేరకు గీత తల్లి నాయుడుపేట లో ఉంటూ డయాలసిస్ చికిత్స పొందుతుంది. తల్లి సంరక్షణ నిమిత్తం గీత గత కొన్ని రోజులుగా సొంత ఇంటికి తాళం వేసి నాయుడుపేట నుండే డ్యూటీ కి వెళ్లి వస్తోంది. మంగళవారం ఇల్లు శుభ్రపరచమని ఓ మహిళకు చెప్పింది. ఆమె ఇంటికి వెళ్లి చూడగా వేసిన తాళం తొలగించి ఉన్న సమాచారాన్ని గీతకు అందించింది. ఆమె ఇంటికి వెళ్లి చూడగా లోపల వస్తువులు చిందర వందరగా పడేసి ఉన్న వాటిని పరిశీలించారు. ఇంటిలో దాచుకున్న మూడు సవర్ల బంగారం, 1కేజీ విలువ కలిగిన వెండి సామాగ్రి అపహరించకపోయినట్లు గుర్తించి పెళ్లకూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించుకు వెళ్లినట్లు కూడా ఆమె తెలిపింది.

# బి.జె.పి ఓ.బి.సి మోర్చా రాష్ట్ర పదాధికారిగా నియమితులైన గంజం.పెంచల ప్రసాద




బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 10.
బుచ్చిరెడ్డిపాళెం మండలానికి చెందిన బి.జె.పి సీనియర్ నాయకులు గంజం.పెంచల ప్రసాద్ ను భారతీయ జనతా పార్టీ ఓ.బి.సి మోర్చా రాష్ట్ర పదాధికారిగా(ఓ.బి.సి మోర్చా తిరుపతి జిల్లా ఇన్ చార్జ్) గా నియమిస్తూ ఓ.బి.సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల.గోపి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు.పెంచల ప్రసాద్ నియామకంపై మండలంలో పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెంచల ప్రసాద్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తగా,ఏబీవీపీ నాయకుడిగా తన ప్రస్థానం ప్రారంభించి అనంతరం బి.జె.పిలో బుచ్చి మండలంలోని ఇస్కపాళెం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా,బి.జె.పి మండల ఉపాధ్యక్షుడిగా, మండల ప్రధానకార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసి ఉమ్మడి బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని 15 పంచాయతీలలో పార్టీ బలోపేతానికి బలమైన పునాదులు వేసిన నాయకుడిగా మండలంలో అనేక ఉద్యమాల రూపకర్తగా గుర్తింపు పొందడమే గాక ఓ.బి.సి మోర్చా నెల్లూరు జిల్లా ప్రధానకార్యదర్శిగా,బి.జె.పి జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేయడం... సుమారు పార్టీలో రెండు దశాబ్దాలకు పైబడి ఒకే జెండా... ఒకే ఎజెండాతో ముందుకు సాగుతున్న తరుణంలో రాష్ట్ర అధినాయకత్వం పెంచల ప్రసాద్ ను బి.జె.పి ఓ.బి.సి మోర్చా తిరుపతి జిల్లా ఇన్చార్జిగా నియమించడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు.అనంతరం పెంచల ప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు బి.జె.పి ఓ.బి.సి మోర్చా తిరుపతి జిల్లా ఇన్చార్జిగా బాధ్యత ఇవ్వడం చాలా సంతోషం అన్నారు.ఈ బాధ్యత పార్టీని క్షేత్రస్థాయిలో విస్తరించుటకు తోడ్పాటు అవుతుందని, రాబోవు రోజుల్లో బి.సి వర్గాలలో చైతన్యం తీసుకువచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా తనకు ఈ అవకాశం కల్పించిన బి.జె.పి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.యన్.మాధవ్ బి.జె.పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘటన మంత్రి నూకల.మధుకర్ కి,ఓ.బి.సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల.గోపి శ్రీనివాస్ కి,బి.జె.పి నెల్లూరు జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి.వంశీధర్ రెడ్డి కి మరియు రాష్ట్ర,జిల్లా,మండల పార్టీ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు.

# జిల్లా కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ఎస్టీయూ ధర్నాను విజయవంతం చేయండి




పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 10,
ఫిబ్రవరి 13వతేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించే ఎస్టీయూ తలపెట్టిన ధర్నా విజయవంతం చేయాలని నాయకులు అన్నారు. మంగళవారం గంగవరం ఎమ్ఆర్సి కార్యాలయం నందు ఎస్టీయూ సంఘం రూపొందించిన కరపత్రాన్ని ఈసందర్భంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్టీయూ గంగవరం మండలశాఖ అధ్యక్షులు రామ్మూర్తి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు ఉద్యోగ ఉపాధ్యాయులకు 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటుచేసి,30 శాతం తప్పకుండా మధ్యంతర భృతి (ఐఆర్) మంజూరు చేయాలన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు సుమారు 35వేల కోట్ల రూపాయలను దశలవారీగా మంజూరు చేయాలని,సీపీఎస్ ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,2004 సెప్టెంబర్ కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియమింపబడిన 2003 డిఎస్సి ఉపాధ్యాయులను కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57ప్రకారం పాత పెన్షన్ విధానంలోకి తీసుకు రావాలని,గత 15నెలలుగా రిటైర్ అవుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు గ్రాట్యూటీ,సరెండర్ లీవు బకాయిలు చెల్లించాలని,పెండింగ్లో ఉన్న 4డిఎ లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఎస్టియు రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు జనవరి 30వ తేదీన తహసీల్దార్లకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమం చేసామని, ఫిబ్రవరి 13వతేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించ నున్నామని అప్పటికి సమస్యలు పరిష్కారం చేయకపోతే ఫిబ్రవరి 25వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం చేయనునున్నామని తెలిపారు.కార్యక్రమంలో గంగవరం మండల ఎస్టీయూ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వ సహకారం అవసరం ఎం. సుబ్బయ్య



శ్రీకాళహస్తి , పెన్ పవర్ , ఫిబ్రవరి ,10 :
గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య కోరారు. ఈ మేరకు అమరావతిలోని కేంద్ర కార్యాలయంలో ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ గిరిజనులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు విద్యా రంగంలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. దీనికి స్పందించిన నారా లోకేష్ బాబు గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు సుబ్బయ్య పేర్కొన్నారు.



# ప్రజల సేవే లక్ష్యం: కల్లిపూడికి వరంగా మారిన బొజ్జల కుటుంబం



తొట్టంబేడు , పెన్ పవర్ , ఫిబ్రవరి ,10 :
గ్రామాభివృద్ధే లక్ష్యంగా బొజ్జల కుటుంబం ప్రజల సేవలో ముందుకు సాగుతోంది. గత ఎన్నికల సమయంలో 'ఇంటింటికి మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా కల్లిపూడి గ్రామస్తులకు ఇచ్చిన హామీని నేడు నెరవేర్చారు.గ్రామాన్ని దత్తత తీసుకున్న బొజ్జల రిషిత రెడ్డి స్వయంగా ప్రజల సమస్యలను తెలుసుకుని, తెలుగు గంగ కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన పర్యవేక్షణలో ఎమ్మెల్యే బొజ్జల వేంకట సుధీర్ రెడ్డి రూ.22.50 లక్షల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించారు.దశాబ్దాల కాలంగా స్మశాన వాటికకు వెళ్లే మార్గంలో గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఈ బ్రిడ్జి ద్వారా శాశ్వత పరిష్కారం లభించింది. నేడు బ్రిడ్జిని ప్రజలకు అంకితం చేయడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ ఎమ్మెల్యే బొజ్జల వేంకట సుధీర్ రెడ్డి ప్రగతి బాటలో ముందుకు నడిపిస్తున్నారని స్థానికులు తెలిపారు.

# ప్రజాప్రతినిధులు లేక వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశం

**- సమావేశంలో పాల్గొన్న ఓకేఒక్కడు**



పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 10,
నియోజకవర్గ పరిధిలోని గంగవరం మండల ప్రజా ప్రతినిధులు,అధికారులచే మంగళవారం నిర్వహించనున్న సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశానికి గంగవరం పంచాయతీ ఎంపీటీసీ3 కేశవులు తప్ప మిగతా ప్రజాప్రతినిధులు ఒక్కరు కూడా హాజరుకాలేదు.దీంతో సమావేశంలో పాల్గొన్న అధికారులు కొంతసేపు వేచిచూశారు.సభ్యులు లేకపోవడంతో ఎంపీడీఓ సురేష్ బాబు 11వ తేదీ బుధవారంకు వాయిదా వేశారు.

# కూటమి ప్రభుత్వంలో మాకు సరైన ప్రాధాన్యత కల్పించడం లేదు

## - బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్

కావలి ఆర్ సి పెన్ పవర్ ఫిబ్రవరి 10

భారతీయ జనతా పార్టీ నాయకులను కూటమి ప్రభుత్వంలో కలుపుకోకుండా కొంతమంది టిడిపి నాయకులు కార్యక్రమాలు చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని, ఇది ఇలాగే కొనసాగితే ప్రశ్నించడం మొదలు పెడతామని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జలదంకి బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం వచ్చినా కొంతమంది నాయకులు అధికారులు అవినీతికి పాల్పడుతూ దందా కొనసాగిస్తున్నారని విమర్శించారు. రేషన్ బియ్యం, ఇసుక, గ్రావెల్ దందా యదేచ్ఛగా సాగుతుందని, అధికారుల్లో కూడా ఎక్కడ మార్పు రాలేదని, ఇటువంటి అధికారుల వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు. జిల్లాలో ఎంపీలు, ఎమ్మెల్యేలు బిజెపి నాయకులు కార్యకర్తలను కలుపుకుపోవడం లేదని, కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో ఇకనైనా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో, సేవా కార్యక్రమాల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలను గౌరవిస్తూ ముందుకెళ్లాలని సూచించారు. లేనిపక్షంలో నిలదీసే కార్యక్రమాలు చేపడతామని అన్నారు. రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వం రావాలి. కూటమి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి. అందరం కలిసి ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిద్దామని అన్నారు. కూటమి ప్రభుత్వం నుండి బిజెపి కి సరైన గౌరవం దక్కకపోతే తాము ప్రతిఘటించేందుకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల



అధ్యక్షుడు ముడి కిషోర్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి వడ్డే శ్రీనాథ్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా మాజీ కార్యవర్గ సభ్యుడు చల్ల హనుమారెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఒంటేరు రాకేష్ రెడ్డి, జలదంకి ఎంపీటీసీ కే మాధవరావు, బలబద్ర ప్రభాకర్, చీదర్ల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులతో విద్యా ప్రమాణాలపై సమగ్ర సమీక్ష

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 10,



రూరల్ పరిధిలోని పాఠశాలలను ఎమ్ఈఓ లీలారాణి సందర్శించి, విద్యా ప్రమాణాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఇందులో కొలమాసనపల్లె ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో సమావేశమై ఆమె ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. 10వ తరగతి పరీక్షలు జీవితానికి కీలకమైన మలుపు అని,క్రమశిక్షణతో చదివి మంచిఫలితాలు సాధించాలని సూచించారు. పరీక్షలకు సిద్ధమయ్యే విధానం, సమయపాలన,పునశ్చరణ, మోడల్ పేపర్ల సాధనపై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలతో బాటు గొల్లపల్లె ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ కార్యకలాపాలను పరిశీలించారు. విద్యార్థులు చదవడం,రాయడం, లెక్కల సామర్థ్యాలు తరగతి వారీగా అకడమిక్ స్టాండర్డ్స్ సాధన స్థాయి వర్క్‌బుక్ సక్రమ నిర్వహణ మరియు నిరంతర కరెక్షన్ ఉపాధ్యాయుల బోధనా విధానాలు బ్లాక్‌బోర్డ్ సమర్థ వినియోగం మరియు తరగతి బోధన పరిశీలించారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయిలోనే బలమైన పునాది పొందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రోజువారీగా వర్క్‌బుక్ కరెక్షన్ చేయడం ద్వారా విద్యార్థుల అభ్యాస లోపాలను వెంటనే గుర్తించి సరిదిద్దవచ్చని తెలిపారు. అలాగే ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలు పూర్తిస్థాయిలో సాధించేలా బోధన కొనసాగించాలని, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని,విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని ఆమెకు తెలిపారు.

# కొమ్మరపూడి గ్రామంలో 5 కోట్ల 51 లక్షల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను అధికారులతో కలసి పరిశీలించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 10.

కొమ్మరపూడి గ్రామ ప్రజల చిరకాలకల అయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గత ప్రభుత్వంలో పోరాడి మంజూరు చేయించినప్పటికీ నిధులు కేటాయించకపోవడంతో పనులు నిలిచిపోయేయి. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారు నిధులు కేటాయించడంతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కొమ్మరపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4.7కీ.మీ. పైప్ లైన్ పనులు ఉండగా, అందులో ఇప్పటికి 4.0కీ.మీ. పైప్ లైన్ పనులు పూర్తయ్యాయి. మిగిలిన 700మీటర్ల పైప్ లైన్ పనులు సాగుతున్నాయి. మోటార్లను అమర్చి 6 నెలలలోగా ఈ పనులు పూర్తి చేసి, కొమ్మరపూడి గ్రామ ప్రజలకు అంకితం చేసేందుకు కృషి చేస్తాం. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నెల్లూరు రూరల్





అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

పై కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జ్ జలదంకి సుధాకర్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంఛార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, టీడీపీ నాయకులు మన్నెం రవీంద్ర నాయుడు, రామారావు, మలినేని దశరథ రామయ్య, నెట్టెం సురేష్ నాయుడు, ఉప్పులూరు మహేష్, వెంకటేష్, అంబటి మురళి, రాజేష్, పచ్చిపాల మురళి, రమేష్, మార్తు ప్రసాద్, మోహన్ రావు, రాజయ్య, సుందరయ్య, ముత్తంగి వెంకటేశ్వర్లు, పరంధామయ్య, కామాక్షయ్య, నరసయ్య, మల్లి, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా – సత్తు అంకయ్య హామీ

శ్రీకాళహస్తి , పెన్ పవర్ , ఫిబ్రవరి ,10 :




శ్రీకాళహస్తి కోర్టు ప్రాంగణంలో ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ (ఐలు) తరపున ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికల అభ్యర్థిగా సత్తు అంకయ్య మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోర్టు ప్రాంగణంలో పలువురు న్యాయవాదులను వ్యక్తిగతంగా కలిసి, ఎనిమిదో నంబర్ వద్ద మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను బార్ కౌన్సిల్ వేదికగా ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కరపత్రాల పంపిణీతో పాటు ప్లే కార్డుల ప్రదర్శన ద్వారా వినూత్న రీతిలో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐలు నాయకులు కాకి చిన్న అంకయ్య, న్యాయవాదులు పి. పార్థసారథి, వి. భాస్కర్‌తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి దేవస్థానం అన్నదాన మండపానికి 40 టన్నుల కూరగాయల విరాళం

శ్రీకాళహస్తి , పెన్ పవర్, ఫిబ్రవరి, 10 :



శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నేడు నంద్యాల కు చెందిన టి. రామన్న అండ్ సన్స్ సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి భారీగా 40 టన్నుల కూరగాయలను శ్రీకాళహస్తి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో నంద్యాల కు చెందిన ప్రసాద్ పాల్గొని దేవస్థాన అధికారులకు కూరగాయలను అధికారికంగా అందజేశారు. భక్తులకు నిరంతరంగా అన్నదానం అందించే శ్రీకాళహస్తి దేవస్థాన సేవలకు ఈ విరాళం మరింత బలాన్ని చేకూర్చిందని నిర్వాహకులు పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులకు భోజన సదుపాయం కల్పించేందుకు ఈ సహకారం ఎంతో ఉపయుక్తంగా మారనుంది.

మీకు కావాలంటే దీనికి ఇంకా ఘనంగా హెడ్లైన్, చిన్న వార్త వెర్షన్ లేదా సోషల్ మీడియా పోస్టుగా కూడా మార్చి ఇస్తాను

# లేబర్ కోడ్స్ రద్దుకోసం సమ్మె

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 10.

లేబర్ కోడ్స్ రద్దు కోసం సమ్మె కార్మిక హక్కులను కాల రాసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మికులపాలిటీ ఉరితాళ్ళు వంటి నాలుగు లేబర్ కోట్లను రద్దుకై సిఐటియు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి చల్ల కొలుసు మల్లికార్జున పిలుపునిచ్చారు. జిల్లా ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార జాత మంగళవారం బుచ్చిరెడ్డిపాళెం చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కార్డులను రద్దుయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్మడాన్ని ఆపాలన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగిస్తూ కనీసం సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలి. రైతుల పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఆశాలు, అంగన్వాడీలు, భోజనం కార్మికులు, ఆర్పీలు ఇతర స్కీమ్ వర్కర్లందర్నీ ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించాలన్నారు. కనీస వేతనం 26 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఇప్పటికే పేరుకుపోయిన బకాయిలను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోలగట్ల సురేష్, మారుబోయిన రాజ సిఐటియు మండల అధ్యక్షులు దాసరి రాజయ్య, ఆటో యూనియన్ నాయకులు ఖాజా




రసూల్, శివ, బాలయ్య, భాష, వెంకీ, శ్రీనివాసులు, మాధవయ్య సిఐటియు ఆటో యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు

# భక్తుల దాహార్తి తీర్చే సేవలో దాతల గొప్ప మనసు

## -మహాశివరాత్రికి 650 కేసుల వాటర్ బాటిల్స్ విరాళం

శ్రీకాళహస్తి , పెన్ పవర్ , ఫిబ్రవరి ,10 :



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని లక్షలాది మంది భక్తులు శ్రీకాళహస్తి ఆలయానికి తరలివస్తుండటంతో, వారి దాహార్తిని తీర్చేందుకు పలువురు దాతలు విశేష సేవా కార్యక్రమం చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం శ్రీకాళహస్తి టెక్స్‌టైల్స్ మరియు రెడీమేడ్ సంఘం, జైన్స్ అసోసియేషన్‌కు చెందిన జులుగంటి సుబ్బారావు, జులుగంటి ప్రకాష్, తేర్ల లక్ష్మీ నరసింహ, ప్రకాష్ తదితరులు సంయుక్తంగా సుమారు రూ.96 వేల విలువైన 650 కేసుల వాటర్ బాటిల్స్‌ను విరాళంగా అందజేశారు. ఈ వాటర్ బాటిల్స్‌ను ఆలయ ప్రాంగణంలో ఆలయ ఈవో బాపిరెడ్డి మరియు బొజ్జల బృందమ్మ స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్న ఆలయ యాజమాన్యానికి దాతల సహకారం ఎంతో తోడ్పడుతోందని అధికారులు పేర్కొన్నారు. సేవాభావంతో ముందుకొచ్చిన దాతలను భక్తులు మరియు ఆలయ సిబ్బంది ప్రశంసలతో ముంచెత్తారు

# నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

## - కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 10

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 13న ఉదయం 9 గంటలకు కావలి పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీలో జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం ఈ సందర్భంగా జాబ్ మేళా పోస్టర్స్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాబ్ మేళాలో 14 కంపెనీలు పాల్గొంటున్నాయని, 1000 మందికి ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. 10వ తరగతి, ఐటీఐ, ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ, డిప్లొమా, బీ.టెక్, బీ. ఫార్మసీ, పీజీ ఇలా అన్ని అర్హతలకు సంబందించిన ఉద్యోగాలు ఈ జాబ్ మేళా లో ఉన్నాయని తెలిపారు. 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులని తెలిపారు. అభ్యర్థి విద్యార్హతలు, అనుభవాన్ని బట్టి నెలకు కనీసం రూ.12,000 నుండి గరిష్ఠంగా రూ.20,000 వరకు జీతం లభిస్తుందన్నారు. కొన్ని కంపెనీలలో ఉచిత భోజనం, వసతి సౌకర్యం కూడా ఉన్నదని అన్నారు. కంపెనీ లొకేషన్ ను బట్టి పని చేయవలసి ఉంటుందని, నెల్లూరు, నాయుడుపేట, ముత్తుకూరు సెజ్, శ్రీ సిటీ సెజ్,



హైదరాబాద్, బెంగళూరు పరిసర ప్రాంతాల్లో ఉద్యోగం చేయవలసి ఉంటుందని అన్నారు. కావలి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# సీఎం డిప్యూటీ సీఎంలు భక్తుల విశ్వాసంతో రాజకీయం చేయడం తగదు

## -చంద్రబాబు క్షమాపణ చెప్పాలి- జలదంకి మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు ఇస్కా మదన్మోహన్ రెడ్డి

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 10

లడ్డు ప్రసాదంలో వాడే నెయ్యిలో జంతు కొవ్వు లేదని సిబిఐ, సిట్ నిగ్గు తేల్చినా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఇంకా భక్తుల విశ్వాసంతో రాజకీయం చేయడం తగదని వైఎస్ఆర్సిపి జలదంకి మండల అధ్యక్షుడు ఇస్కా మదన్ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం జలదంకి లోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మదన్ మోహన్ రెడ్డి తో పాటు నాయకులు కేతిరెడ్డి రవి రెడ్డి, దేవరపల్లి రఘురామిరెడ్డి,సురే వెంకట శేషారెడ్డి, రావి ప్రసాద్ నాయుడు, బోడిమండ్ల వెంకటకృష్ణారెడ్డి తదితరులు మాట్లాడారు. బాధ్యతాయుతమైన సీఎం పదవిలో ఉన్న చంద్రబాబు తిరుమలలో లడ్డు ప్రసాదం పై నిరాధారమైన ఆరోపణలు చేసి అబాసు పాలయ్యారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు కి తొలినుంచి అలవాటైన డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడని, రోజుకో దేవుడి పేరు చెప్పి కల్తీ నెయ్యి అక్కడ వాడారు, ఇక్కడ వాడారు అంటూ ఎల్లో మీడియా ద్వారా ఆరోపణలు చేస్తున్నారని, ఆ దేవదేవుల ఆగ్రహానికి గురికాకముందే భక్తులకు, దేవుళ్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను అమలు చేయలేక కూటమి ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల్లో ఉండడం, కార్యకర్తలు, నాయకుల కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్లేటప్పుడు, శుభకార్యాలకు హాజరైనప్పుడు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి చంద్రబాబు ఓర్వలేకపోతున్నాడని అన్నారు. తన అసమర్థ పాలనను కప్పిపుచ్చి ప్రజల దృష్టిని మరల్చేందుకు కల్తీ నెయ్యి అంశాన్ని వాడుకుంటున్నారని ఆరోపించారు. సుప్రీం కోర్ట్ నేతృత్వంలోని సిబిఐ, సిట్ లు అందించిన నివేదికలో జంతువుల కొవ్వు లేదని నిరూపితం అయితే మింగుడు పడని చంద్రబాబు ఏకసభ్య కమిషన్ అంటూ కొత్త రాగం అందుకున్నాడని మండిపడ్డారు. సీఎం, డిప్యూటీ సీఎం, ఎల్లో మీడియాలవి దిగజారుడు రాజకీయాలని దుయ్యబట్టారు. ఎలాగైనా కల్తీ జరిగిందని విచారణ




సంస్థలను సైతం బురిడీ కొట్టించేందుకు, ప్రజలను నమ్మించేందుకు చంద్రబాబు అండ్ కో చేయని ప్రయత్నం లేదన్నారు. ఇకనైనా చంద్రబాబు అండ్ కో బ్యాచ్ దేవుళ్ళపై రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టి ప్రజా పాలన పై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కోర్సుపాటి రామిరెడ్డి, గుర్రం జగ్గయ్య, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, వేలమూరి శ్రీధర్ రెడ్డి, పులి బాబుల్ రెడ్డి, కమతం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 10.

కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ కానున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం పార్లమెంటు ఆవరణలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇతర ఎంపీలతో సీఎం చంద్రబాబు ముచ్చటించారు. రాష్ట్రానికి కావలసిన నిధులు, ప్రాజెక్టులు, బడ్జెట్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారితో ఫొటోలు దిగారు. అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో సీఎం భేటీ కానున్నారు.



